




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 03-10-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 22 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రిల చిత్రపటాలకు

## పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం జగన్



అమరావతి: జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌తో పాటు డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి, మంత్రులు బొత్స సత్యానారాయణ, బాలీనేని శ్రీనివాసరెడ్డి, ఆదిమూలపు సురేష్ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట

### ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్



అమరావతి : గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధీ జయంతి రోజున పట్టాల పంపిణీతో పాటు మరిన్ని గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. పాడేరులో మెడికల్ కాలేజీ, కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, గిరిజన ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు ఆన్‌లైన్ ద్వారా సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇంటింటికి ప్రభుత్వ పథకాలు, గ్రామగ్రామానికి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు.లక్షా 53వేల మంది గిరిజనులకు 3.12లక్షల ఎకరాల భూమి పంపిణీ , రైతు భరోసా సాయం అందిస్తున్నామని తెలిపారు. "మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావిస్తా. భూ వివాదాలకు ఎక్కడా తావు లేకుండా డిజిటల్ సర్వే ద్వారా పంపిణీ చేశాం. గిరిజనులకు

తరువాయి 2లో..

## రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని మోదీ నివాళి

### గాంధీ జీవితం నుంచి నేర్చుకోండి : రామ్‌నాథ్ కోవింద్



ఢిల్లీ : జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఘన నివాళులర్పించారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ను సందర్శించి పూలమాలతో అంజలి ఘటించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించాలన్న గాంధీజీ కలలను 'ఆత్మనిర్భర భారత్' ద్వారా సాకారం చేస్తామన్నారు. గాంధీజీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని చెబుతూ ఆయన స్మృతులతో ఓ చిన్న వీడియోను ట్విటర్‌లో పోస్టు చేశారు.

" అక్టోబర్ 2 గాంధీజీ పుట్టిన రోజు మనందరికీ ఎంతో పవిత్రమైన, స్ఫూర్తిదాయకమైన రోజు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు ఇప్పటికీ బతికే ఉన్నాయి. నా జీవితమే నా సందేశం అని

తరువాయి 2లో..



## జాతీయ స్థాయిలో

# ఏపీకి ర్యాంకుల పంట



విజయవాడ : జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి అవార్డుల పంట పండింది. తాజాగా కేంద్రం శుక్రవారం స్వచ్ఛ భారత్ దివస్‌కు సంబంధించిన జాతీయ అవార్డులను ప్రకటించింది. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ గ్రామీణ్‌లో రాష్ట్రానికి తొలిసారి మూడు అవార్డులు లభించాయి.

కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో స్వచ్ఛ సుందర్ సముదాయక్ శౌచాలయ కేటగిరీలో రెండో ర్యాంకు, సముదాయక్ శౌచాలయ అభియాన్ కేటగిరీలో మూడవ ర్యాంక్, దీంతో పాటు గంధగి ముక్త్ భారత్ కేటగిరీలో మూడవ ర్యాంక్ లభించింది. జాతీయ స్థాయిలో ఏపీకి అవార్డులు

తరువాయి 2లో..

## చప్పట్లతో సీఎం జగన్ అభినందనలు



తాడేపల్లి: గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థకు ఏడాది పూర్తయిన సందర్భంగా గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేస్తున్నవారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తాడేపల్లిలోని తన నివాసంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు చప్పట్లు కొట్టి

తరువాయి 2లో..

## 5 కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థ : కొడాలి నాని



విజయవాడ: ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి గ్రామసచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని మంత్రి కొడాలి నాని అన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'స్థానికంగా ఉ?న్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉపాధి కలగడంతో పాటు, రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడేది సచివాలయ వ్యవస్థ. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున ఈ వ్యవస్థను ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో గ్రామ సచివాలయాలలో అన్ని కార్యక్రమాలను అమలు చేయనున్నాం. త్వరలో గ్రామ సచివాలయాల

తరువాయి 2లో..

# స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మహాత్మాగాంధీ కలలు సాకారం

### రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు విజయసాయిరెడ్డి

### విశాఖలో ఘనంగా మహాత్మాగాంధీ 151వ జన్మదిన శుభాకాంక్షలు





విశాఖపట్నం : ఒక్క అడుగు స్వచ్ఛత వైపు అనే నినాదంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాల ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలు సాకారమవుతున్నాయని, దేశమంతా పరిపూర్ణమైన స్వచ్ఛత కలిగి ఉంటుందని రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి వి. విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం గురజాడ కళాక్షేత్రం నందు జాతిపిత మహాత్మాగాంధీ 151 వ జన్మదినోత్సవం సందర్భంగా మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రగతి భారత్ ఫౌండేషన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన విశాఖ స్వచ్ఛ మహోత్సవ్ 2020 కార్యక్రమానికి

పార్లమెంట్ సభ్యులు వి. విజయసాయిరెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు ఈ విశాఖ స్వచ్ఛ మహోత్సవం కార్యక్రమానికి హాజరైన విశాఖ జిల్లా పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యుల

తరువాయి 4లో..




# ఘనంగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమం



శ్రీకాకుళం : గిరిజనులకు అటవీ హక్కుల పత్రాలు, వ్యవసాయ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్ర వారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటవీ, వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. రాష్ట్రంలో 1.53 లక్షల మంది గిరిజనులకు 3 లక్షల ఎకరాలకు భూముల హక్కుల పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు ముఖ్య మంత్రి చెప్పారు. భూ వివాదాలు లేకుండా డిజిటల్ సర్వే చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పట్టాలపై రైతు భరోసా కార్యక్రమం క్రింద ఆర్థిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు ప్రకటించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరం సీతంపేట ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో అటవీ హక్కుల పత్రాలు, వ్యవసాయ భూముల పట్టాల పంపిణీ వేడుకగా జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ తోపాటు పంపిణీ



కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు, శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, రెడ్డి శాంతి, డిసిసిబి చైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా కలెక్టర్ జె నివాస్ పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో అటవీ హక్కుల పత్రాలను పాతపట్నం నియోజకవర్గంలో 4200 మంది లబ్ధిదారులకు 5400.96 ఎకరాలు, పాలకొండ నియోజకవర్గంలో 4969 మందికి 4654.16 ఎకరాలు, నరసన్నపేట నియోజకవర్గంలో 344 మందికి 532.33 ఎకరాలు, ఆమదాలవలస నియోజకవర్గంలో 212 మందికి 346.28 ఎకరాలు, పలాస నియోజకవర్గంలో 866 మందికి 1307.48 ఎకరాలు, టెక్కలి నియోజకవర్గంలో 270 మందికి 390.84 ఎకరాలు, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 206.12 ఎకరాలు వెరసి 9056 మంది లబ్ధిదారులకు 12838.17 ఎకరాలు పంపిణీ చేయడం జరుగుతుంది. వ్యవసాయ భూముల పట్టాలను పాతపట్నం నియోజకవర్గంలో 1487 మంది లబ్ధిదారులకు 2113.17 ఎకరాలు, పాలకొండ నియోజకవర్గంలో 5711 మందికి 10493.29 ఎకరాలు, నరసన్నపేట నియోజకవర్గంలో 321 మందికి 349.93 ఎకరాలు, ఆమదాలవలస నియోజకవర్గంలో 73 మందికి 108.5 ఎకరాలు, పలాస నియోజకవర్గంలో 582 మందికి 514.86 ఎకరాలు, టెక్కలి నియోజకవర్గంలో 709 మందికి 513.62 ఎకరాలు, వెరసి 8883 మంది లబ్ధిదారులకు 14093.38 ఎకరాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అటవీ హక్కుల పత్రాలు, వ్యవసాయ భూముల పట్టాలను మొత్తం 17939 మందికి 26931.55 ఎకరాలు పంపిణీ చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత సమర్ధవంతమైన ముఖ్య మంత్రి ఉన్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. గిరిజనులకు అటవీ భూములపై దివంగత ముఖ్య మంత్రి వై.యస్.రాజశేఖర రెడ్డి మొట్టమొదట హక్కులను కల్పించగా, ప్రస్తుత ముఖ్య మంత్రి మరింత చొరవ తీసుకుని పేద గిరిజనులకు రెండు ఎకరాల వరకు పంపిణీ చేయాలని తలపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్య మంత్రి ధ్యేయంగా పెట్టుకున్నారని అయితే కోర్టులో కేసులు పెండింగు వలన ఆలస్యం జరుగుతోందని చెప్పారు. పేదల అభ్యున్నతికి వెనుకంజవేయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.

రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గిరిజనుల గోడు విన్న మహానుభావుడు వై.యస్.రాజశేఖర రెడ్డి అన్నారు. మనస్సు, సంకల్పం కలిగిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాల క్రింద నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టి ఆర్థిక సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని, మధ్యదళారులు ఉండటం లేదని స్పష్టం చేసారు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను చేరువ చేసారని కొనియాడారు.

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ గిరిజనులకు అటవీ హక్కులు పట్టాలు కల్పించడం చారిత్రాత్మకమన్నారు. గిరిజనులకు ఇళ్ళ పట్టాలను మంజూరు చేయడమే కాకుండా ఇళ్ళను కూడా నిర్మించి ఇచ్చుటకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, పాడేరులో వైద్య కళాశాల, ఐటిడిఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటి ఆసుపత్రుల నిర్మాణం చేస్తూ గిరిజనులు అంటే ఎంత అభిమానం ఉందో తెలియజేస్తున్నారని చెప్పారు. సంపూర్ణ పోషణ కార్యక్రమం వంటి మంచి కార్యక్రమాలు చేపడుతూ తల్లి గర్భంలో శిశువు ఉన్నప్పటి నుండి ఆరోగ్యంగా ఉండాలని తలంచిన ముఖ్య మంత్రి జగన్ అన్నారు. పేదలకు న్యాయం చేసే కామ్రెడ్ గా నిలుస్తారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.హెచ్.శ్రీధర్, డిఎఫ్ఓ సందీప్ కృపాకర్ గుండాల, సబ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ గనోర్, ఆర్డిఓ ఐ కిషోర్, సహాయ కలెక్టర్ ఎం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని మోదీ నివాళి

చెప్పారే తప్ప, తనని అనుసరించాలని ఆయన ఎప్పుడూ కోరుకోలేదు.కానీ, ఆయన జీవితం అందరికీ ఆదర్శమైంది." అని మోదీ అన్నారు. ప్రపంచమంతా ఓ కుటుంబమని గాంధీజీ నమ్మేవారని మోదీ చెప్పారు. సత్యం, అహింస ఆయుధాలుగా ఉద్యమాలను నడిపించారని గుర్తు చేశారు. " దేశం ఆరోగ్యంగా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని దీని కోసం పరిశుభ్రత ముఖ్యమని గాంధీజీ చెప్పేవారు. గాంధీజీ ఆలోచనలు మాలో స్ఫూర్తి నింపాయి. అందుకే స్వచ్ఛభారత్ నినాదాన్ని అందుకున్నాం. సమాజాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ఆయన మాటలు మాకు మార్గనిర్దేశం చేశాయి. గాంధీజీ ప్రభావం మాపై ఎంతైనా ఉందని బలంగా నమ్ముతున్నాను." అని మోదీ అన్నారు.

**గాంధీ జీవితం నుంచి నేర్చుకోండి: రామ్‌నాథ్ కోవింద్**

గాంధీజీ 151వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌ను సందర్శించి గాంధీజీ సేవలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ జీవితాన్ని అనుసరించి మన ప్రాధాన్యాలను ఎంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన మాటలు ప్రజల గుండెల్లో నిత్యం మారుమోగాలని అన్నారు.

### జాతీయ స్థాయిలో ఏపీకి ర్యాంకుల పంట

రావడం వెనుక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి ఎంతో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ మంచి సత్ఫలితాలనిచ్చింది. కాగా గతంలో ఎన్నడూ రాష్ట్రానికి ఇన్ని ర్యాంకులు దక్కలేదు. సచివాలయ వ్యవస్థతోనే జాతీయ ర్యాంకులు సాధ్యమైన వేళ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతుంది. కాగా 2014 నుంచి ప్రతిఏటా అక్టోబర్ 2న గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రాలను స్వచ్ఛ భారత్ దివస్ కింద ర్యాంకులను ప్రకటిస్తారు.

## గిరిజన సంక్షేమానికి పెద్దపీట

భూమితో పాటు రైతు భరోసా కింద సాయం అందిస్తాం. పట్టాలు పొందిన గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటాం.పంటలు పండించుకునేందుకు గిరిజనులకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. గిరిజనులకు ఫారెస్ట్ అధికారులతో పాటు కలెక్టర్లు దిశానిర్దేశం చేస్తారని" సీఎం పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలన్న ఆలోచన రాలేదని, గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రాలేదన్నారు. "పాదయాత్రలో గిరిజన ప్రాంతాల్లో పరిస్థితులను చూశా.గిరిజనుల ఆదాయం, పచ్చదనం పెరగాలి.గిరిజనుల ఆదాయం, పచ్చదనం పెరగాలి. నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పాడేరులో రూ.500 కోట్లతో వైద్య కళాశాలకు, కురుపాంలో రూ.153 కోట్లతో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీకి శంకుస్థాపనకు శ్రీకారం చుట్టాం. సీతంపేట, పార్వతీపురం, దోర్నాల, బుట్టాయిగూడెం, రంపచోడవరంలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్ఆర్ సంపూర్ణ ప్లస్ పథకం కింద గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం చదువులను తీసుకొచ్చామని' సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

చప్పట్లతో అభినందించాలి..

గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థకు ఏడాది పూర్తయిన సందర్భంగా గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేస్తున్న వారికి సీఎం వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు.

### చప్పట్లతో సీఎం జగన్ అభినందనలు

అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు చప్పట్లతో గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటర్లకు అభినందనలు తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆవిష్కృతమై సరిగ్గా ఏడాది. గత ఏడాది అక్టోబర్ 2న సచివాలయ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జీవం పోశారు. కార్యదర్శుల నియామకం చేపట్టి ఈ వ్యవస్థను జనవరి 26న పూర్తి స్థాయిలో ప్రారంభించారు. సమస్త సేవలనూ ప్రజలకు చేరువ చేశారు. సచివాలయ వ్యవస్థతో సరికొత్త విప్లవం తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారు సామాన్యుడు సైతం సమస్యలను వేగంగా, సులభంగా పరిష్కరించుకునేందుకు గ్రామ సచివాలయలు ఉపయోగుపడుతున్నాయి. ప్రభుత్వ సేవలన్నీ గ్రామాలు, వార్డుల్లోనే పొందేలా వెసులుబాటు వచ్చింది. ప్రభుత్వ పథకాలు సైతం వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే దరిచేరుతున్నాయి.

సచివాలయ వ్యవస్థ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా కరప సచివాలయం వద్ద చప్పట్లు కొట్టి సచివాయం ఉద్యోగులు,వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు. గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సేవలకు సంఘీభావంగా డిప్యూటీ సీఎం పుష్ప శ్రీ వాణి తన నివాసం లో చప్పట్లు కొట్టి అభినందనలు తెలిపారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సేవలకు సంఘీభావంగా విద్య శాఖ మంత్రి ఆదిములపు సురేష్ తన నివాసంలో చప్పట్లు కొట్టి అభినందించారు. సంవత్సర కాలంలో కుల, మత, పార్టీలకతీతంగా సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి సంక్షేమ కార్యక్రమం నేరుగా ప్రజల చెంతకే చేరేలా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు అద్భుతంగా పని చేసినందుకుగాను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత రెండు నిమిషాలు చప్పట్లు కొట్టి వారిని అభినందించారు.

### 5 కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థ : కొడాలి నాని

పరిధిలోనే భూమి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభిస్తాం. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం. ఇది రాబోయే రోజుల్లో దేశానికి ఆదర్శంగా ఉంటుంది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా మన సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ పనితీరు అద్భుతంగా ఉందని చెప్పటం, దేశంలో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆ దిశగా ఆలోచన చెయ్యాలని చెప్పటం మనకు గర్వకారణం. గ్రామ సచివాలయాల్లో ఉన్న సిబ్బందికి ప్రతి మూడు నెలలకు పరీక్ష పెట్టి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చెయ్యనున్నట్లు మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

## దేశనాయకులకు ఘనంగా నివాళులు



విశాఖపట్నం : దేశనాయకులైన మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 151వ గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి 116వ జయంత్రి సందర్భంగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ మోహన్రావు, కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

గొలుగొండ : గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గుండుపాల సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా వైసిపి నాయకులు జాగు రామకృష్ణ, శివరాజకుమార్లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నారాయణమూర్తి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కోవిడ్ లో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలకు సన్మానం

భీమునిపట్నం : భీమిలి మండలంలోని తాటితూరు గ్రామ సచివాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా మనం మన పరిశుభ్రత అవగాహన కార్యక్రమం ను విశాఖ జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వి.నాగార్జున సాగర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.ఆయన ముందు గా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కోవిడ్-19 సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలకు గాను వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఎం. పి .డి. ఓ. వెంకట రమణ , తహశీల్దార్ వెంకట ఈశ్వరరావు, విస్తరణ అధికారి, స్థానిక ప్రజా ప్రతినిదులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



కంచరపాలెం : మహాత్మ గాంధీ ఆశయసాధనకు యువత కృషి చేయాలని వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె .రాజు పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని జీవీఎంసీ 53 వ వార్డు వైసీపీ వార్డు అధ్యక్షుడు గజ్జ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్వతీనగర్ కూడలి వద్ద శుక్రవారం నిర్వహించిన గాంధీ జీ 151 వ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మహాత్ముని విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్బంగా కెకె.రాజు మాట్లడుతూ బాపూ ఆశయాలు, సుసంపన్నమైన, కరుణతో కూడిన భారతదేశాన్ని సృష్టించడానికి మనకు మార్గదర్శకంగా ఉండాలని . ' సత్యాగ్రహ' నుంచి 'క్విట్ ఇండియా ఉద్యమం' వరకు ప్రధాన ఉద్యమాల ద్వారా మహాత్మా గాంధీ శాంతియుత పద్ధతిలో స్వరాజ్ను జాగృతం చేసి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విరుచుకుపడటం ద్వారా దేశ స్వాతంత్ర్యానికి పునాది వేయడం గమనార్హం. సామాన్య ప్రజలే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప వ్యక్తులు కూడా గాంధీజీచే ప్రభావితులయ్యారని గుర్తు చేసారు . అనంతరం స్థానిక ప్రజలకు పండ్లు అందజేసారు.కార్యక్రమంలో వైసీపీ ఉత్తర నియోజకవర్గం వాణిజ్య విబాగం అద్యక్షులు రామరావు, మైనారిటీ నాయకులు అలీ, షేక్ బాబ్జి, నబీ, మారే ఝున్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ 151వ జయంతి వేడుకలు

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో...



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 151 వ జయంతిని నిర్వహించారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా డా.కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ అహింసే ఆయుధంగా బ్రిటిష్ పాలకులను గడగడలాడించి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీ యావత్ ప్రపంచానికే ఆదర్శనీయులని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతి, అహింసా మార్గంలో గాంధీజీ బ్రిటిష్ పాలన నుండి భారతావనికి విముక్తి ప్రసాదించిన బాపూజీకి భారతదేశం ఘనంగానివాళులు అర్పించడం మన బాధ్యత అని తెలిపారు. మాజీ ప్రధాని, నీతిపరుడు, నిజాయితీపరుడు, లాల్ బహుదూర్ శాస్త్రి గారి గురించి వారు మాట్లాడుతూ కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం. రవీంద్ర మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతీయులందరూ ఆదరించే ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడుని అన్నారు. ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని తెలిపారు. సత్యాగ్రహమూ, అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించారని, మహాత్ముడనీ, జాతిపితగా పేరెన్నిక గన్న అతను ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని అన్నారు. గాంధీ గారి ఆశయాలను ప్రస్తుతం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ్ భారత్ రూపంలో నెరవేర్చారని తెలిపారు. గాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లా అంతటా స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు రవీంద్ర పిలుపునిచ్చారు.గాంధీ జయంతిని పురస్క రించుకొని బీజేపీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, జగపతి రాజా బహదూర్, నగర ఉపాధ్యక్షులు దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

## 38వవార్డు వైఎస్సార్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో...



జాతి పిత మహాత్మ గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా 38 వ వార్డు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మాగాంధీ చిత్రపటానికి మరియు జివిఎంసి మహాత్మాగాంధీ విగ్రహనికి మరియు లాల్ బహదూర్ శాస్త్రికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ లో 38వవార్డు మాజీ కార్పొరేటర్ బొదిలపటి ఉమా మహేశ్వర రావు, జోన్-3 టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకటరత్నం, 38వవార్డు అధ్యక్షులు సన్యాసిరావు, బాబ్జీ, వల్లి శ్రీను, అదిల్, రాము, కిరణ్, సత్యనంధం, సురేష్, కిషోర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో...



మహాత్మ గాంధీజీ 151 వ జయంతి సందర్భంగా భీమిలి లో మంత్రి అవంతి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం మరియు భీమిలి బీచ్ వద్ద ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి గాంధీజీ కి నివాళులర్పించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసావాదం ప్రపంచానికి మార్గదర్శకం అని, ఈ సిద్ధాంతము అనుసరించి గాంధీజీ మనకు స్వతంత్రం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ వై సి పి మూడవ వార్డు అభ్యర్థిని శ్రీమతి మైలపల్లి భారతి షణ్ముఖ రావు ,జిల్లా అధికార ప్రతినిధి శిల్లా కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బీసీ సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు ,మైలపల్లి లక్ష్మణరావు, కోండ్రు రామ సూరప్పుడు, ,అప్పికొండ అప్పలనాయుడు ,సి.హెచ్ .గౌరీ నాయుడు, ఆర్ .ప్రభాకర్ నాయుడు,బోని సంజీవ రావు ,అల్లిపిల్లి కోదండ రావు, కాసరపు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ వైకాపా పార్టీ కార్యాలయంలో...



పరవాడ : పరవాడ స్ధానిక వైకాపా పార్టీ కార్యాలయంలో పూజ్య బాపూజి జాతిపిత మహాత్మాగాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను స్ధానిక వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా వైకాపా సెంట్రల్ కమిటి సభ్యులు పైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అఖండ భారతావని ఉన్నంతవరకు ఈ మహ నీయులు సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని కొనియాడారు.

## వివేకానంద సంస్థలో....



విశాఖ వన్‌టౌన్‌లో వున్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.. అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. సూర్య చంద్రరావు, అల్లుమల్లు సోం బాబు, అప్పలకొండ, సుజాత, భవాని రాణి, రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 98వ వార్డు బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో...



సింహాచలం: 98వ వార్డు బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహాత్ముని 151 వ జయంతిని పురస్కరించుకొని భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు, సింహాచలం, గాంధీ నగర్ లో గల గాంధీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలతో నివాళులు అర్పించారు. "స్వచ్ఛతే పరమావధి" అని గాంధీ గారు చెప్పిన మార్గం లో భాగంగా సాయి నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 8 లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. భావితరాలకు బంగారు బాట గా నిలిచారు. మహాత్ముని జన్మ దినమైన అక్టోబర్ 2 ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. భారతీయులకు ఇది ఎంతో గర్వకారణం. సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీజీ ప్రపంచానికి కొత్త దారిని చూపించి మహాత్ములు అయ్యారు. అందుకే ప్రపంచ దేశాలకు గాంధీయిజం ఒక పాఠం అయ్యింది. గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. భారతీయులుగా గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినప్పుడే ఆశయాలను నెరవేర్చి నప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంఛార్జ్ మరియు 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పేరి శ్రావణ్ కుమార్ హాజరుకాగా 98 వ వార్డు భారతీయ జనతాపార్టీ నాయకులు గన్నవరపు సూర్యనారాయణ కొడుకులశ్రీరామచంద్రమూర్తి వేమూరి మహేష్ చిట్టిల్ల రామ జోగారావు పండు కిరణ్ వెంకుమహంతి రాజేష్ వేణుగోపాల రావు అప్పారావు శంకర్రావు జాఫర్ సాదిక్ 98వ వార్డు భారతీయ జనతా యువమోర్చా నాయకులు చొప్పా వెంకటరావు సూర్య కిరణ్ శరత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## తగరపువలస జంక్షన్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్



భీమునిపట్నం : మహాత్మా గాంధీ 151 వ జయంతి పురస్కరించుకొని తగరపువలస జంక్షన్ లో మహాత్మా గాంధీ విగ్రహన్ని ఎమ్మెల్సీ మరియు బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.ఎన్.మాధవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అంటే ఓవైపు దేశ స్వాతంత్ర పోరాటం సాగిస్తూనే మరోవైపు శాంతి సామరస్యాల కోసం ఉద్యమించిన గొప్ప రాజకీయ వేత్త అని కొనియాడరు. గాంధీ అడుగు జాడల్లోనే మన భారతదేశ ప్రధానమంత్రి నడుస్తున్నారని దీనిలో భాగంగానే పరిశుభ్ర భారత్ దేశం అనే లక్ష్యంతో లక్ష్యసాధనకు స్వచ్ఛ్భారత్ మిషన్ ఉద్యమాన్ని ప్రారంభించిరని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దక్షిణామూర్తి, కోరాడ శంకర్రావు , నగర ఎస్సీ మోర్చ్ ఉపాధ్యక్షులు కోడూరు సంజీవరావు, నగర యువమోర్చా అధ్య క్షులు పణ్ణి , 3 డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్తరవు వాయునందనరావు, 2 వార్డు ఉమ్మడి అభ్యర్థి గనివాడ పార్వతి, 1 వార్డు కన్వీనర్ లీలావతి , పార్టీ సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో...



జాతిపిత మహాత్మాగాంధీ 151 వ జయంతి సంధర్భంగా వైఎస్సార్ ఎస్‌యూ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్శిటీలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉదేశించి వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ జాతిపిత గారు గ్రామ స్వరాజ్యం ,దేశ స్వరాజ్యం అని గాంధీ గారు పిలుపునిస్తే గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి గాంధీజీ ఆశయాలను నేరవేర్చిన ఘనత గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో ఏయూ అధ్యక్షులు బి.మోహన్,వై.యస్. సి.పి సీనియర్ నాయకులు దేవరకొండ మార్కెణ్డేయులు విద్యార్థి నాయకులు బి.నిషేక్, సంజయ్, భారత్,జోజి, అశోక్, రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయ సాధనకు ప్రజలందరూ కృషి చేయాలి

### బీసీసెల్ అధ్యక్షుడు కోటాన రాము



సబ్బవరం : మండలంలోని అధిరెడ్డిపాలెం గ్రామంలో గాంధీ జయంతి సంధర్భంగా శుక్రవారము గ్రామ సచివాలయములో కోటాన రాము పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీసెల్ అధ్యక్షులు కోటాన రాము మాట్లాడుతూ గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ప్రజలను కోరారు గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామ స్వరాజ్యం వస్తుంది అన్నారు సచివాలయ అధికారులు,వలేంటీర్లు, గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిస్కారానికి కృషి చేయాలన్నారు అనంతరం చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గొంప దేవుడు,బైలపూడి.దేముడు బాబు, కోటాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## భీమిలీ జోనల్ కార్యాలయంలో...



జీవిఎంసి భీమిలి జోనల్ కమీషనర్ ఆధ్వర్యంలో-స్థానిక జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. సభ్యులు ముందుగా బీచ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నాలుగో వార్డు బిజెపి అధ్యక్షుడు బత్తిన వెంకటరమణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగ మారిపేట ఎలిమెంటరీ స్కూల్ లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాజాపా నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్ముని కల నెరవేరాలి

### ఎంపీడీవో రమేష్ నాయుడు



సబ్బవరం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గాంధీజీ విగ్రహానికి గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఎం.పీ.డీ.ఓ రమేష్ నాయుడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా రమేశ్ నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామస్వరాజ్యం తీసుకురావాలని అధికారులను కోరారు అప్పుడే గాంధీ కల నెరవేరుతుంది అని అన్నారు ప్రతీ నెల గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేయాలన్నారు గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలన్నారు కరోన కష్టకాలంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివి అన్నారు ఈ కార్యక్రమంలో సూపరెండేంట్ షేక్ బాబూరావు, ఏఓ సత్యనారాయణ, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, ఆటో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస ప్రగతికి సోపానాలు

### ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : మహాత్మ గాంధీ ప్రబోధించిన సత్యం, అహింసలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మ గాంధీ దేశ ప్రజలకు ఏకతాటిపై నిలపి, జరిపిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. సమిష్టిగా పనిచేస్తే సాధించ గలమని ఆయన రుజువుచేసారన్నారు. అహింసా మూర్తికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎస్.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య పి.హరి ప్రకాష్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఏయూఇయూ అద్యక్షులు డాక్టర్ జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఆచార్యులు పెద్దసంఖ్యలో పాల్గొని నివాళి అర్పించారు.



# విజయభాను సంపాదకీయం

## స్వచ్ఛతకు స్ఫూర్తి మన గాంధీజీ

సత్యం అహింస సిద్ధాంతాలతో వాటిని ఆయుధాలుగా మలచి భారత జాతీయోద్యమాన్ని మహోజ్వలంగా నడిపినవాడు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ. మహాత్మాగాంధీ తన రాజకీయ ఆర్థిక సిద్ధాంతాలనే కాకుండా 'స్వచ్ఛత' సిద్ధాంతాన్ని కూడా మనకు ప్రసాదించాడు. నేడు అక్టోబర్ 2 గాంధీ 151వ జయంతి. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛతకు ఇచ్చిన విలువ, స్ఫూర్తిని మరొక్కసారి మననం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది.

మనం అనేక విషయాలను సామాన్యంగా, అతి సాధారణమైనవిగా చేస్తుంటాం. మన ఇంట్లోని చెత్తను చక్కగా చీపురుతో ఊడ్చి పక్క ఇంటి ముందు వాకిట్లో పారవేస్తూ ఉంటాం. మన పక్కింటివారు కూడా అలా చేస్తే మన ఇంటి ముందు కూడా చెత్త ఉంటుంది. అందరూ అలాచేస్తే అందరి ఇండ్లముందు చెత్త పేరుకుపోతుంది. శుభ్రత అంటే పరిసరాల శుభ్రతతోపాటు మానసిక, శారీరక శుభ్రత కూడా అవసరం అని గాంధీ ఆనాడే గుర్తించారు. అందుకే సమాజంలోని అన్ని రంగాల్లో స్వచ్ఛతను ఆశించారు. అందులో పరిసరాల పరిశుభ్రతతోపాటు, రాజకీయరంగంలో కూడా స్వచ్ఛత ఉండాలని కోరుకున్నారు. అందుకే ఆయన ఏడు మహాపాతకాలలో నీతి నియమాలు లేని రాజకీయాలను కూడా నిరసించారు.

గాంధీజీ పరిసరాల శుభ్రతకు ఇచ్చిన ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. చీపురు పట్టి పరిసరాల పరిశుభ్రతకు పూనుకున్నారు. చంపారన్ యాత్రలో ఆ గ్రామంలోని చెత్తాచెదారాన్ని మురికికాల్వలను చూసి చాలా బాధపడ్డారు. పరిశుభ్రమైన పరిసరాలు మనుషులకు రోగాలు రాకుండా చేస్తాయని, దానివల్ల ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం వర్తిస్తుందని, మనిషి ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యకరమైన మెదడుతో ఆలోచిస్తారని ఆయన తాత్త్విక సామాజిక దృష్టితో విశ్లేషించారు. ఆ రోజు నుంచి ప్రజలకు దేశ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, పారిశుద్ధ్యం కూడా అంతే ముఖ్యమని ప్రకటించారు. గాంధీజీ చంపారన్‌తోపాటు దేశంలోని చాలా గ్రామాలలోపారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ప్లేగు లాంటి అంటువ్యాధులు వ్యాపించినప్పుడు దానికి ప్రధాన కారణం పారిశుద్ధ్య లోపం అని గుర్తించారు. పరిశుభ్రంగా ఉండకపోవడం బట్టలు సరిగా ఉతకకుండా వాటిని మళ్లీ మళ్లీ తొడుక్కోవడం కూడా ఒక కారణంగా ఆయన గమనించారు.

'మీరు బట్టలు సరిగ్గా ఉతికి తొడుక్కోవాలి' అని తనతోపాటే ఉన్న భార్య కస్తూర్బాగాంధీ ద్వారా పల్లెలోని మహిళలకు చెప్పించారు. ఆ మహిళలు కస్తూర్బాగాంధీకి వేసిన ప్రశ్న గాంధీని మరొక విధంగా ఆలోచింపచేసింది. కస్తూర్బా గాంధీ ఇచ్చిన సలహాలు విన్న ఆ మహిళ తమ గుడిసెలోకి ఆమెను తీసుకెళ్లి తనకు ఉన్నది ఒకటే చీర అని, దాన్ని శుభ్రంగా ఉతికి మార్చుకోవాలంటే మరొక చీర లేదని తన అసహాయతను వ్యక్తం చేసింది. పేదవారి అపరిశుభ్రతకు పేదరికం కూడా కారణమని గాంధీజీ ఆనాడే గమనించారు. పేదరికం కంటే మించిన శత్రువు లేదని ఆయన అన్నారు. దక్షిణాఫ్రికాలో పరిశుభ్రత గురించి గాంధీ ఒక న్యాయవాదిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసులు వేశారు. సుమారు 70 కేసులలో ఒకటి మాత్రం ఓడిపోయారు. దక్షిణాఫ్రికాలో మలమూత్రాలను చేతులతో ఎత్తిపోసే కార్మికుల ఇండ్లను మునిసిపాలిటీవారు కూల్చివేయడానికి పూనుకున్నారు. మునిసిపాలిటీవారు ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచడానికి ఆయన కృషి చేశారు. దానివల్ల ఒక న్యాయవాదిగా ఆయనకు ఆదాయం కూడా లభించింది. వందేండ్ల క్రితమే గాంధీజీ పరిశుభ్రత, స్వచ్ఛత పట్ల చేసిన కృషి నేటి స్వచ్ఛ తెలంగాణకు, స్వచ్ఛ హైదరాబాద్‌కు స్ఫూర్తినిచ్చింది.

ప్రకృతి ప్రతి జీవి అవసరాలను తీరుస్తుంది వాటి కోరికలను అత్యాశలను తీర్చదని మహాత్మాగాంధీ అన్నారు. ఆయన స్వచ్ఛతకు ప్రాధాన్యమిచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. గతంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో కూడా పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక డంపింగ్ యార్డ్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఇంటింటికీ తడి, పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించేందుకు రెండు భిన్న రంగుల చెత్తబుట్టలను సరఫరా చేశారు. ఈ స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించటంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవను చూపింది. ఈ నేపథ్యంలోనే.. ఈ గాంధీ జయంతి నుంచి స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టేందుకు పూనుకోవటం ముదావహం. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతకు కూడా పెద్ద పీట వేయటం హర్షణీయం, అనుసరణీయం.

# స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మహాత్మాగాంధీ కలలు సాకారం




మొదటి పేజీ తరువాయి

జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన కలిసి ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలను గౌరవ అతిథి వి. విజయసాయిరెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గౌరవ అతిథి మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ 151వ జయంతి దినోత్సవం జరుపుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలైన భారతదేశం పరిపూర్ణత స్వచ్ఛత కలిగి



ఉండాలని, ప్రజలు జీవన విధానం పర్యావరణానికి అనుకూలంగా ఉండాలనే కలలను సాకారం చేసే దిశగా భారత ప్రధానమంత్రి, మహాత్మా గాంధీ జయంతి 2014 అక్టోబర్ రెండో తేదీన స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. భారతదేశంలో 1981వ సంవత్సరంలో పరిశుభ్రత ఒక శాతం ఉండేదని అది 2013 నాటికి 32 శాతం కాగా 2014 సంవత్సరం నుండి శతశాతం వైపు అడుగులు వేస్తుందన్నారు. అలాగే బహిరంగ మల మూత్ర విసర్జన 550 మిల్లియన్లకు గాను ఇప్పుడు 50 మిలియన్లకు తగ్గిందని, 607 జిల్లాలు, 613 వేల గ్రామాలు బహిరంగ మల మూత్ర విసర్జన రహిత ప్రాంతాలుగా గుర్తింపు పొందాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2020 లో విశాఖ నగరం పరిశుభ్ర నగరంగా 9వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. అందుకు కృషి చేసిన పారిశుధ్య కార్మికులు, సహకరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విశాఖ నగరానికి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వస్తుందన్నారు. నగరంలో కాలుష్యం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ నగరంలో ప్రజల పరిపూర్ణ ఆరోగ్య జీవన విధానానికి, పర్యావరణానికి అనుకూలంగా,పచ్చదనం నిండి ఉండేటట్లుగా ఈరోజు ప్రగతి భారత్ ఫౌండేషన్ - ఇండియన్ నేవీ, మహా విశాఖపట్నం నగర పాలక సంస్థవారి సహకారంతో హెలికాప్టర్ ద్వారా ఒక లక్ష విత్తన బంతులు నగరంలో వివిధ ప్రాంతాలలో నాటడమైనదన్నారు. అలాగే ప్రజల శ్రేయస్సుకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలు ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించి నేటికి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నదన్నారు. రాష్ట్రంలో మద్యపాన నియంత్రణకు ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2021, విశాఖనగరం ప్రథమ స్థానం వైపు అడుగులు వేయాలని అందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ప్రజల సహకారంతో సాధించాలన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఈ దేశానికి మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి సేవలను కొనియాడారు. స్వచ్ఛ సర్వేక్షన్-2020 నగరానికి తొమ్మిదో స్థానం సాధనకు సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నగరంలో కాలుష్యం అదుపు చేయుటకై, పచ్చదనం పెంపొందించేందుకు ఇండియన్ నేవీ సహకారంతో ప్రగతి భారత్ పౌండేషన్ ఒక లక్ష విత్తన బంతులు హెలికాప్టర్ సహాయంతో నగరంలో చెల్లించడం చాలా సంతోషాన్నిచ్చింది అన్నారు. ఈ రోజు మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వార్డు సచివాలయాల వ్యవస్థ ప్రథమ వార్షికోత్సవం కూడా జరుపుకుంటున్నారు. ప్రజలకు హక్కుగా అందించవలసిన పౌర సేవలు కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా అందించే విధంగా ప్రత్యేక వ్యవస్థను రూపొందించిన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు ఈ రోజు రాత్రి 7 గంటలకు వార్డు కార్యదర్శులు, ప్రజలు ఒకేసారి చప్పట్లతో ఈ సేవలకు తమ చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2021 లో విశాఖనగరం పరిశుభ్ర నగరాల జాబితాలో ప్రథమ స్థానం సాధనకు ప్రజల భాగస్వామ్యంతో జీవీఎంసీ కృషి చేస్తోందన్నారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ COVID-19 వైరస్ వ్యాప్తి

నేపథ్యంలో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ నగర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అనంతరం శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రాన్ని అందించిన మహాత్మాగాంధీ సేవలను కొనియాడారు. వారి కలలను సాకారం చేసే దిశగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తూ విశాఖ పరిశుభ్ర నగరంగా ప్రథమ స్థానంలో నిలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛభారత్ పథకమే ఒక ఉద్యమంగా భావించి ప్రతి ఒక్కరు సైనికుడిగా మారి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరానికి 9వ స్థానంకు సహకరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సేవలకు సచివాలయ వ్యవస్థ ఒక వారధి అని

తెలిపారు. అనంతరం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ మన విశాఖ నగరం అతి సుందర నగరమని, దేశంలో ఎక్కడ ఉన్న వారైనా చివరకు విశాఖలోని స్థిర పడాలనుకుంటారన్నారు. ప్రజల భాగస్వామ్యంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరచవచ్చన్నారు.చెత్తను బహిరంగంగా పారవేయకుండా రోజూ జివిఎంసి సిబ్బందికి అందించాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ పర్యావరణానికి సహకరించాలన్నారు. అనంతరం విశాఖ అంబాసిడర్ వి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ విశాఖ నగరంలో జీవించడం చాలా అదృష్టం అని పర్యావరణానికి ప్రజల జీవన విధానానికి సరైన నగరమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘమని. ప్రజల సహకారంతో విశాఖనగరం మెరుగైన స్థానం సంపాదిస్తుంది అని తెలిపారు. అందుకు కృషి చేసిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజనకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జి ఆర్ నగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏ.పి.ఎఫ్.ఇ.ఆర్.డబ్ల్యూ.ఏ.ఎస్. ద్వారా నివాసిత సంక్షేమ సంఘాలు విశాఖ నగర అభివృద్ధికి నిత్యం సహకరిస్తున్నాయన్నారు.

యడ్లపల్లి సంతోష్ కుమార్ కు గౌరవ అతిథి వి. విజయసాయి రెడ్డి అందించారు. స్వచ్ఛ సర్వేక్షన్-2021లో ప్రజల అవగాహన కొరకు కరపత్రాలను గౌరవ అతిథి విడుదల చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రత్యేక సేవలు కనపరచిన పారిశుద్ధ్య కార్మికులకు, పరిశ్రమలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, హోటల్స్ లకు, ఆసుపత్రులకు, ఎస్.ఎల్.ఎఫ్ సభ్యులకు, ఎన్జీవోలకు, బల్క్ వేస్ట్ జనరేటర్ లకు, నివాసిత సంక్షేమ సంఘాలకు, ఎస్.హెచ్.జి. లకు, మార్కెట్లకు, వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులకు గౌరవ అతిథి ప్రశంసాపత్రాలు అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, అదీప్ రాజ్, తిప్పల నాగిరెడ్డి, వైకాపా నాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు, సినీ నటుడు మరియు లఘు చిత్రాల ఎంపిక న్యాయనిర్ణేత ఐ. ప్రసన్న కుమార్, జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్లు డాక్టర్ వి. సన్యాసిరావు, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె. ఎస్. ఎల్. జి. శాస్త్రి, సహాయ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ సర్వేక్షన్ అవార్డ్ ను స్వీకరించిన వానపల్లి రవికుమార్



విశాఖపట్నం : కొవిడ్ 19 ...లో ప్రజలకు చేసిన సేవకు గుర్తింపుగా జి.వి.ఎమ్.సి, మెడికల్ ఆఫీసర్ శాస్త్రి, అడిషనల్ కమిషనర్ చేతుల మీదుగా స్వచ్ సర్వేక్షన్ అవార్డ్ ను స్వీకరించిన సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్ వాన పల్లి రవికుమార్. రవి కుమార్ మ్మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని సమాజానికి సేవ చేయటం లోనే ఆనందం వుంది, ఈ సాయి పూజ ఫౌండేషన్ పెట్టడానికి గల కారణం కూడా అందుకే అని, ఈ సేవా నిరంతరంగా కొనసాగుతూనే వుంటాయని స్వచ్ సర్వేక్షన్ అవార్డ్ ను స్వీకరించినందుకు ఆనందంగా వుంది అని ఇంకా మా భాధ్యత పెరిగింది అని తెలియజేశారు.

## 76 వార్డులో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు



గాజువాక: జీవీఎంసీ పరిధి 76వ వార్డు స్వతంత్ర నగర్ లో గాంధీ జయంతి వేడుకలు వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి హాజరై వార్డు అభ్యర్థి దొడ్డి రమణ తో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ సత్యం అహింస ఆయుధాలుగా చేసుకుని భారతదేశమంతా పర్యటించి భారతావనిని ఏకం చేసి ఉప్పు సత్యాగ్రహం విదేశీ వస్తువుల బహిష్కరణ వంటి ఎన్నో మహత్తర కార్యక్రమాలు నిర్వహించి బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి కొట్టి భారతావనికి స్వతంత్రం వచ్చేలా చేసిన మహోన్నతుడు మహాత్మ గాంధీ అని అన్నారు. అనంతరం పేద ప్రజలకు దేవన్ రెడ్డి, దొడ్డి రమణ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి ఎస్టి ప్రధాన కార్యదర్శి మర్డిపుడి పరదేశి,నక్క వెంకటరమణ,ఓలేటి నూకరాజు,తాటికొండ అచ్చుత్,అండిబోయిన సన్నీ,బాబురావు,వార చైతన్య,సుధాకర్శ,రగడం నాయుడు,పి.అప్పల రాజు,సిహ్ గంగరాజు, దొప్ప ప్రసాద్,వియ్యపు శాకేర్,నవీన్,జగదేశ్, ,మండపాక సన్యాసిరావు,వి.అశోక్ కుమార్,కృష్ణ, వి.త్రిమూర్తి,ఎ.అప్పన్న,ఎ.అప్పారావు తదితరులు పోలోగోన్నారు.

## విలేకర్లకు ఇంటి స్థలాలు కేటాయించండి



అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలంలో పనిచేస్తున్న విలేకర్లకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఏపిఈడబ్ల్యూజె యలమంచిలి ప్రెస్ క్లబ్ అచ్యుతాపురం మండల విలేకర్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు . కోవిద్ సమయములో గత ఆరు నెలలుగా ప్రజలను అప్రమత్తం చేస్తూ తమ వంతు బాధ్యతలు నెరవేర్చారు . కరోనా నియంత్రణలో ప్రాణాలు కోల్పోయిన విలేకర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ . 50 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు . విలేకర్లకు హెల్త్ కార్డులు , ఉచిత భీమా అందించాలని వినతిపత్రంలో పెర్కొన్నారు .

## బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



చోడవరంలో మహాత్మా గాంధీ కి నివాళులర్పిస్తున్న బీజేపీ, జనసేన పార్టీ నాయకులు

చోడవరం : చోడవరం పట్టణంలోని బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభు గౌరీశ్వర ఆలయం నుండి సుమారు 50 బైకులతో ర్యాలీ నిర్వహించి చోడవరం పట్టణంలోని గాంధీజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో కరోనా సమయంలో ఉత్తమ సేవలు చేసిన వారికి మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి నరసింహం (చంటి), టౌన్ అధ్యక్షులు పోతల శ్రీను, ఎర్రం శెట్టి గోపి, జనసేన పార్టీ నాయకులు ఎస్ రమేష్, జి ఎం నాయుడు, ఆయా పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళింగ కోమటి యూత్ అసోసియేషన్ సభ్యులతో బ్లడ్ క్యాంప్ కార్యక్రమం



విశాఖపట్నం : విశాఖపట్నం ఎం .వి. పి . కోలనీ దగ్గర ఉన్న అప్పుఘర్లో ఉన్న కమ్యూనిటీ హాల్ లో ఈ రోజు విశాఖ జిల్లా కళింగ కోమటి అద్యక్షులు మరియు రోటేరియన్ లాడి కిషోర్ కుమార్ ఆద్వర్యంలో విశాఖ సిటీ కళింగ కోమటి యూత్ అసోసియేషన్ సబ్యుల తో బ్లెడ్ కేంప్ జరిగింది.

ఇలాంటి కరోనా టైమ్ లో కళింగ కోమటి యువత ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గా నిర్వహించి విజయము చేకూర్చారు. ఇలా అందరూ ముందుకు వచ్చి రోగుల ప్రాణాలు కాపాడాలని అద్య క్షులు లాడి కిషోర్ కుమార్ కోరారు. ఈ కర్యక్రమం లో రోటరీ బ్లెడ్ బ్యాంక్ చైర్మెన్ జిఎస్.రాజు, సెక్రెటరీ రాంబాబు, కళింగ కోమటి ప్రతినిధులు నారయణ శెట్టి శ్రీరామమూర్తి, పెంటా చంద్రభూషణ్, వున్నా ఉమా మహేశ్వరరావు, యూత్ అద్యక్షులు సకలాభక్తుల సతీష్, కార్యదర్శి లాడి సురేష్, కోశాధికారి సూరు చంద్రశేఖర్ ఇలా అందరూ పాల్గొన్నారు.

### చిలకలగడ్డ సచివాలయంలో
## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



అనంతగిరి : అనంతగిరి మండలం, చిలకలగెడ్డ పంచాయతీ గ్రామసచివాలయం లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, గాంధీజీ ఫోటోకు పూలమాలవేసి, గాంధీ మహా తమ్మును స్మరిస్తూ జయంతి వేడుకలు జరుపుకున్నారు గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పెద్దల సమక్షంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. ముగ్గుల వేసిన విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది సచివాలయం సిబ్బంది కార్యదర్శి వరలక్ష్మి . పిసా అధ్యక్షుడు ఎల్ బి విజయ్ కుమార్ పాస్టర్ డేవిడ్ పాల్ సత్య నారాయణ తదితరులు విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## కేంద్ర పాలనలో దళితులకు కరువవుతున్న రక్షణ

- మనీషా హత్యాచార దోషులను శిక్షించాలి
- దేవరాపల్లిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



దేవరాపల్లి : కేంద్ర ప్రభుత్వ పాలనలో దళితులకు రక్షణ కరువవుతుంది జిల్లా దళిత కళా మండలి అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ జిల్లాలో దళిత యువతిపై అత్యాచారం చేసి ఘోరంగా హత్య చేసిన అగ్రవర్ణ హంతుకులను అక్కడి ప్రభుత్వం వెంటనే దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. దేవరాపల్లి అంబేద్కర్ కాలనీ లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత యువతి మనిషా కు నివాళి అర్పిస్తూ అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో రాక్షస పాలన సాగుతుందని, దళిత మహిళపై అత్యాచారం చేసి నాలుకను కోసి వెన్నెముకను విరగ్గొట్టి దారుణంగా హత్య చేశారని వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి దళితు లకు, మహిళల రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. మనిషా హత్య మరవక ముందే అదే రాష్ట్రంలో మరో ఇద్దరు ఆడ బిడ్డలపై హత్యాచారం చేసి హత్య చేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వరస సంఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం ప్రతినిధులు ఎం. అప్పారావు, కె. అచ్చిబాబు, ఎస్. కొండలరావు, యు. చింతాలు, ఎస్. శివశంకర్, యు. శ్రీను, కె. దేముడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చేయూత కిరాణా షాప్ ప్రారంభం




అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూత పథకం లో భాగంగా పూడిమడక శివారు కడపాలెం గ్రామంలో డ్వాక్రా మహిళ కాసులమ్మ ఏర్పాటు చేసుకున్న కిరాణా షాప్ ను వైసిపి నాయకులు చేపల శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధోని రమణ, మైల పల్లి దానయ్య, ఎరిపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ 151 వ జయంతి ఉత్సవాలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గాంధీజీ 151 వ జయంతి సందర్భంగా స్థానిక వైసీపీ నేతలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చేసిన త్యాగాలు మరువలేమని అన్నారు.అలాగే స్థానిక చిన రావి చెట్టు సెంటర్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా,స్థానిక వైసీపీ కొండపల్లి అప్పారావు, దడాల.సతీష్, ధారా.వెంకటరమణ, బండారు.అర్జునరావు, పలివెల.సతీష్, బొబ్బిలి.వెంకన్న,కొల్లు. చిన్న,మెరపల.చంద్రరావు, సింగంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు
## 'జానీ' ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



అనకాపల్లి : మహాత్మ గాంధీ చూపిన మార్గం అహింసా వాద సిద్ధాంతం అందరికీ ఆదర్శనీయమని మహాత్మ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు (జానీ) అన్నారు. మహాత్మ సేవా సంస్థ ఆద్వర్యంలో స్థానిక ఉడ్‌పేట జానీ కార్యాలయంలో గాంధీజీ 151వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆళ్ల నాగేశ్వరరావు సభద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వ్యవస్థాపక అద్యక్షులు మందపాటి జానకిరామరాజు గాంధీజీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగామంలో జాతీన అంతటినీ ఏకతాటిపై నిలిపి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మ గాంధీ ఆదర్శనీయమని అన్నారు. అందుకే ఆయన పేరున మహాత్మ సేవా సంఘం స్థాపించడం జరిగిందన్నారు. గడచిన ఏడేళ్ల కాలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మందపాటి జానకిరామరాజును సంఘ సభ్యులు మరియు అభిమానులు సత్కరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో పలక రాము. కొణతాల మురళీకృష్ణ. జాజుల రమేష్. విల్లూరి శివ సూరి. సూరివిన్న కోట రాజా సతీష్.ఏవి రత్నకుమారి. ఆడారికుమార్ స్వామి. కుండల రామకృష్ణ. గైపూర్ రాజు .పలక వాసు. సకల గోవిందరావు. కొంద్రు రామకృష్ణ. కోన ఉమా. చవితి కాంతం. బొడ్డేడ శేషు. గురజాడ వు.శ్రీనివాసరావు ఆడారి శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

### అరకులోయలో ఘనంగా
## గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



అరకులోయ : అరకు మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.మండలం గల మ్యూజియంలో జాతిపిత మహాత్మా గాంధీ 151 వ,జయంతి ని మరియు మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 116వ, జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంఛార్జి పాచిపెంట.శాంతకుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా ఇద్దరు మహనియుల జయంతిని జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీ చెడు వినకు, చేడుచుడకు, మంచిని విను,అని సంబోధించేవారు.

సత్యమునే పలుకవలెను అని ఉప్పు సత్యాగ్రహం దండి సత్య గ్రహం అనేక రకాల ఉద్యమాలతో బ్రిటిష్ వారితో పోరాటం చేసి, దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మన దేవుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమిలి.సన్యాసిరావు ,వైస్ ప్రెసిడెంట్ గుబాయి. ఆనందరావు, మండల మహిళా అధ్యక్షురాలు నోగిలి.చంద్రకళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లోరి.కృష్ణకుమార్ మండల నాయకులు కిలో.జోయో, కిలో.జైజోన్,కళ్యాణ మూర్తి మజ్జి.అద్దు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్స్, వాలంటీర్లు , హెల్త్ సెక్రటరీలకు
## కోవిడ్ వారియర్ సర్టిఫికేట్‌లు ప్రధానం



విశాఖపట్నం : కోవిడ్ నేపథ్యంలో వార్డు వాలంటీర్లు , హెల్త్ సెక్రటరీలు అందించిన సేవలు ప్రశంసనీయమని ఆంధ్రయూనివర్సిటీ సైకాలజీ విభాగం అధిపతి సీనియర్ ప్రొఫెసర్ ఎంవీఆర్ రాజు , జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుల గంట్ల శ్రీనుబాబు , డాక్టన్ గంగా ప్రియదర్శిని లు కొనియాడారు. శుక్రవారం ఇక్కడ రాంనగర్ లయన్స్ క్లబ్‌లో మూవింగ్ మైండ్స్ ఇండియా స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పలువురు వార్డు వాలంటీర్లు , హెల్త్ సెక్రటరీలు ఆశా వర్కర్స్ తదితరులుకు అతిధులకు చేతుల మీదుగా కోవిడ్ వారియర్ సర్టిఫికేట్స్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో తొలుత ఎంవీఆర్ రాజు మాట్లాడుతూ కోవిడ్‌ఆలో వీరి సేవలు అభినందనీయమని కొనియాడారు. వార్డు వాలంటీర్లు , హెల్త్ సెక్రటరీల ఆశ వర్కర్స్ సేవలను అభినందించారు. కరోనా నేపథ్యంలో వీరు ప్రాణాలకు సైతం తెగించి సేవలు అందించారని అభినందనలు తెలిపారు. ప్రజా సేవలు కోసం పరితపించే వారే నిజమైన సేవాతత్పురులుగా వీరిని అభివర్ణించారు. భవిష్యత్‌లో కూడా ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగాలని వీరు అకాంక్ష వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు జేవీ ప్రభాకర్ మాట్లాడుతూ కోవిడ్ వారియర్స్ సేవలు గుర్తించి తాము వారిని గౌరవించుకుంటున్నామన్నారు. భవిష్యత్‌లో మరి కొంత మందిని సత్కరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని చెప్పారు. సంస్థ ప్రతినిధులు రాజకుమారి, పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

# ఓ..మహాత్మా... నీకు ఘన నివాళులు

## - ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతి వేడుకలు







గాజువాక : జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు,కులమతాలకు అతీతంగా ప్రభుత్వ ప్రవేటు పరిశ్రమలు, కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లలో స్వాతంత్ర్యసమరయోధుడు, అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రాహాలకు, చిత్రపటాలకు క్షీరాభిషేకాలుచేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యసముపార్జనలో మహాత్మాగాంధీ అనుసరించిన శాంతియుత పోరాటం, సత్యాగ్రాహం, అహింసామార్గం అధ్భుతమని అన్నారు. దేశంకోసం ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. భారతదేశంలో ఉన్న ఎన్నోకులాలు, మతాలు, జాతులను ఏకతాటిపైకి తీసుకొచ్చి, తెల్లదొరల పాలన నుంచి విముక్తి చేసిన మహాత్ముడు గాంధీ అని కొనియాడారు. ఆయన అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా, తేదేపా, జనసేనా, బిజేపి తదితర పార్టీల నేతలు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా కార్యాలయంలో....** : గాజువాక వైకాపా కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ అనుసరించిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు దేవన్‌రెడ్డి, మార్డపూడిపరదేశి, పల్లా చినతల్లి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జనసేనా పార్టీ అధ్వర్యంలో.....**: నియోజకవర్గంలోని 65వవార్డు వికాస్ నగర్‌లో జనసేనా పార్టీ అద్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వార్డు కార్పోరేటర్ అభ్యర్థి రెయ్యిరత్న మాట్లాడుతూ పరాయిపాలన నుంచి విముక్తి గావించి దేశ ప్రజలకు స్వాతంత్ర్యం సముపార్జించిన మహానీయుడు గాంధీఅని కొనియాడారు. అనంతరం దివ్యాంగుడైన కృష్ణ అనే వ్యక్తికి 1000లు నగదును ఆర్ధికసహాయం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో.....** జీవీయంసీ 75వ వార్డులో వార్డు భాజపా అధ్యక్షుడు కిలాడిముసలయ్య అధ్వర్యంలో మహాత్మాగాంధీ 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకంచేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయులు జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పేకేటిపెంటయ్య, జి. ఎరుకునాయుడు,జి.గురప్ప, కన్నారావు, జీలకర్ర రమణ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**జోన్-5 కార్యాలయంలో.....**: జీవీయంసీ గాజువాక జోనల్ కార్యలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి జోన్-5జెడ్సీ, వైకాపా నాయకులు తిప్పలదేవన్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి దిశ నిర్దేశం చేసిన మహానీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. అయన అనుసరించిన మార్గాన్ని మనమందరం ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





*జాతి పిత మహాత్మా గాంధీ 151 వ జయంతి సందర్భంగా మాధవధార వుడా కోలని లో ఉన్న సెంట్రల్ పార్క్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు,ఇల్లూరి.ఇందిరాదేవి, కార్యదర్శి దర్భా. సిరీషా..కోశాధికారి ఎం .శేషుమని .జాలి వాకర్ డి . హిమబిందు జిల్లా 101 సమన్వయకర్త కే .మాధవితదితరులు*

## జోన్ -4 కార్యాలయం లో మహాత్మగాంధీ జయంతి వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ జోన్ -4 కార్యాలయం లో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . జోన్ 4 కమిషనర్ పి సింహాచలం గాంధీ జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది. చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### యు.చీడిపాలెం సచివాలయంలో

## కొండపోడు భూముల సర్వేపై సమావేశం

కొయ్యూరు : కొయ్యూరు మండలం యు.చీడిపాలెం సచివాలయంలో స్థానిక వైసిపి యూత్ లీడర్ దడాల రమేష్ అధ్యక్షతన గురువారం కొండపోడు భూముల సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాకలు రేంజ్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఈ పంచాయతీలో చాలా మంది సాగుచేసుకుంటున్న ఫారెస్ట్ భూమిని సర్వే జరిపించి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండేసి ఎకరాలు భూమిని ఇస్తామని, వెంటనే పట్టాలు కూడా మంజూరు చేస్తామని చెప్పారు. వైసిపి యూత్ లీడర్ రమేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కొండపోడులు సాగు చేసుకొంటున్న ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన వెంటనే భూమిని సర్వే చేసి పట్టాలు ఇచ్చి గిరిజనులకు న్యాయం చేస్తున్నారని, జగనన్న పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేస్తున్నారని, అలాగే ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వైయస్సార్ జలకళ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

పారెస్టు ఆఫీసర్ వివేకానంద, ఎఫ్‌బిఒ కిరణ్, గోపి ఈశ్వరరావు, సత్య నారాయణ, స్థానిక వైసిపి యూత్ శ్రీనివాసరావు, కుమార్ రాజాకృష్ణరాజు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, 100 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్ముడు ఆదర్శప్రాయం

### వైసీపీ 51వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ



కంచరపాలెం : జాతి పిత మహాత్మ గాంధీ ఆదర్శప్రాయమని వైసీపీ 51 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ పెర్కొన్నారు. మహాత్మా గాంధీ 151 జయంతివేడుకల్లో బాగంగా జీవీఎంసీ 51 వ వార్డు పరిధి కళింగనగర్,వుడా కాలనీ సెంటర్ పార్క్ గాంధీ విగ్రహం తదితర ప్రాంతల్లో ఉన్న గాంధీ జీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు ఆర్పించారు . నేటియువత మహత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు,బూత్ మెంబర్స్, బూత్ కన్వీనర్, పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో వార్డు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



విశాఖపట్నం : గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఇక్కడ జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ , లాల్‌బహుదూర్ విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఇంటక్ నాయుకులు మంత్రి రాజశేఖర్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్య దర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ గాంధీజీ ఆశ యాలు నేటి తరాలకు ఆదర్శ నీయం అన్నారు. బారత స్వాతంత్ర పోరాటంలో గాంధీ సేవలు చిరస్మరనీయం అని కొని యాడారు. ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



### అనంతగిరి ఘాట్ రోడ్డులో

## రెండు బోలోరా వాహనాలు ఢీ

వాహనంలో ఉన్నవారికి స్వల్పంగా గాయాలు



అనంతగిరి : అరుకు నుంచి క్యాబేజీ లోడుతో విశాఖపట్నం వెళుతుండగా టైడా గ్రామానికి అతి దగ్గరలో ప్రమాదం జరిగింది ఒకేసారి రెండు బొలెరో వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకున్నాయి. వాహనాలలో ఉన్నవ్యక్తులకు స్వల్పంగా గాయాలయ్యాయి. వారిని శృంగవరపుకోట ఆసుపత్రికి తరలించారు.

## నాతవరంలో ఘనంగా గాంధీ జయంతి



నాతవరం : నాతవరంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని సచివాలయం వద్ద శుక్రవారం వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జమీల్ మాట్లాడుతూ శాంతి, అహింసలే ఆయుధాలుగా బ్రిటిషర్లతో పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప స్వాతంత్రోద్యమ నేత మహాత్మాగాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ

గొలుగొండ : మహాత్మ యూత్ ఆధ్వ ర్యంలో కొత్తమల్లంపేట గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పేదలకు చీరలు పంపిణీ చేశారు. గొలుగొండ ఎస్సై నారాయణరావు చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఎటు వంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణామ మన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రి నాయుడు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



**పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎస్సై నారాయణరావు**

### భోగాపురంలో మనం - మనపరిశుభ్రత

అచ్యుతాపురం : మండలంలో భోగాపురం గ్రామంలో మనం - మనపరిశుభ్రత కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మనం - మనపరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లాలం పైడికొండ, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.



## విశాఖ పశ్చిమ కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో ఘనంగా 'జాతిపిత మహాత్మాగాంధీ' జయంతి వేడుకలు



జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ములగాడ: జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖ పశ్చిమ కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శ్రీహరిపురం మహాత్మాగాంధీ వ్యాపార సముదాయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు, 61వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని మహ్మద్ రజియాబేగం మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్మాగాంధీ అనుసరించిన శాంతియుత పోరాటం, సత్యా గ్రాహం, అహింసా మార్గం దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందన్నారు. సిటీయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అష్రాఫ్ షరీఫ్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ఎన్నోకులాలు, మతాలు, జాతు లను ఏకతాటిపైకి తీసుకొచ్చి, బ్రిటీష్‌పాలన నుంచి విముక్తి చేసిన మహెూన్నతవ్యక్తి మహాత్ముడు గాంధీ అని కొని యాడారు. సీనియర్ నాయకులు 62వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సురపల్లి మరియాదాస్ మాట్లా డుతూ మహాత్మా గాంధీని భారత జాతి ఎన్నటికీ మరువదని అన్నారు. ఆయన అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 40,58,59,60,61,62, వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులు దేవుపల్లి సుశీల, ప్రసంగి చందన, మహ్మద్ షబ్నం, దాకారపు సోము హనురాజ్, రజియాబేగం, సురపల్లి మరియాదాస్, యూత్ కాంగ్రెస్ పశ్చిమ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్ రాయ్, 61వ వార్డు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముప్పూరి మహేష్, 60వ వార్డు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దాకారపు నూకరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని కాపాడండి


జాతిపితకు నివాళులు అర్పిస్తున్న ఏ.జె.స్టాలిన్ తదితరులు

గాజువాక : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మతసామరస్యాన్ని కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాయని సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ ఆరోపించారు. సీ.పీ.ఐ ప్రచార వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. గాజువాక బీ.సీ రోడ్ లోగల దయాల్ నగర్ లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఏ.జె స్టాలిన్, సీపీఐ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కొత్త గాజువాక పెట్రోల్ బంక్ నుంచి సీ.పీ.ఐ శ్రేణులు బీ.సీ.రోడ్ దయాల్ నగర్ లోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి స్టాలిన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మతసామరస్యాన్ని కాపాడడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో దళిత , మైనారిటీ, బడుగు వర్గాలకు చెందిన మహిళల పై నిత్యం దాడులు, అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ వీటిని నివారించడంలో పాలక పక్షాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు. పేద, మధ్యతరగతి, రైతు, అసంఘటిత కార్మిక వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించడంలో వైఫల్యం చెందాయన్నారు. పెరిగిన ధరలు అదుపు చేయడంలో పాలకపక్షాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సీ.పీ.ఐ నిరంతరం పోరు సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీ.పీ.ఐ జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, టి.సాంబమూర్తి, పల్లేటి పోలయ్య, పీ.దుర్గారావు, అప్పారి విష్ణుమూర్తి, ఎం.రామారావు, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండల బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి కొర్రు నూకరాజు, దేముడు, వీరబాబు, కూడా నూకరాజు, లోచల రాజారావు, గిరిజన మోర్చ అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

## బాపూజీ కలలుకన్న స్వరాజ్యం రావాలి




ములగాడ : జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న రాజ్యం రావాలని అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని 59వ వార్డు తెదేపా కార్పోరేటర్ అభ్యర్థి లాలం లావణ్య పేర్కొన్నారు. శ్రీహరిపురం జీవీయంసీ మార్కెట్ సముదాయం వద్ద వార్డు తెదేపా శ్రేణులు అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మాగాంధీ 151వ జయంతి వేడుకలలో ఆమె పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా లాలం లావణ్య మట్లాడుతూ పాలకులు మారిన భారత దేశ తలరాత మారలేదని, అప్పుడు తెల్లదొరలు, ఇప్పుడు పెట్టుబడుదారులు, అవినీతిపాలకులు దేశాన్ని దోచుకు తింటు న్నారని ఆవేధనలను వ్యక్తం చేసారు. ఎదో చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి, ఎన్నికలనంతరం ప్రజలను అయోమయంలోకి గురిచేస్తున్నారని, స్వాతంత్ర్యం వచ్చి అర్ధశాతాబ్దం దాటిన ఇంకా దారిద్ర్యం లోనే దేశం కొట్టుమిట్టాడుతుందన్నారు. దేశ స్వాతంత్ర్యంకోసం మహాత్మాగాంధీ ఎన్నోపోరాటాలు చేసారని, అహింసా, సత్యాగ్రం, శాంతిపోరాటాలతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని ఆ ముచ్చట మూన్నాళ్ళుగా మిగిలిపోయిందని, ఇప్పటికి ఉన్నవాడు లేనివాడిని దోచుకుతింటున్నాడన్నారు. ఆ మహానీయుని సిద్దాంతాలు, మార్గదర్శకాలు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. నేటి సమాజం మారాలని, మహిళలను గౌరివించే విధంగా ఉండాలని, అర్ధరాత్రి ఆడది ఒంటరిగా వెళ్లేస్వాతంత్ర్యం వచ్చినాడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని అప్పుడే బాపూజీకి కన్న కల సార్ధకం అయినట్లు అని అన్నారు. అప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లని, అది నేటితరం గుర్తుచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామ్మోహన్‌నాయుడు, కొత్తపల్లి సూరిఅప్పారావు, సత్తిబాబు, కుంచమ్మ,సత్య, రాంబాబు, కసిరెడ్డిరాము, రాజ్‌కుమార్, యం.లక్ష్మణరావు నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



భీమునిపట్నం : జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతి సందర్భంగా భీమిలి టిడిపి పట్టణ కమిటీ ఆధ ర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపి భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, అధికార ప్రతినిధి మారోజు సంజీవకుమార్ సంయుక్తంగా భీమిలి బీచ్ లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం గంటా నూకరాజు మాట్లా డుతూ గాంధీజీ మన దేశాన్ని ఆంగ్లేయులు ఆక్రమించి మన దేశ సంపదను దోచుకోవడమే కాకుండా భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించేవారని, అలాంటి సమయంలో దేశం కోసం , దేశానికి స్వాతంత్ర్యం రప్పించడం కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ఆలోచన చేసి శాంతియుతంగా బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారని గంటా నూకరాజు అన్నారు. అలు పెరగని శాంతియుత పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెప్పించి భారతీయులకు ప్రశాంతతను ఇచ్చిన మహనీయుడు మన జాతిపిత మహాత్మాగాంధీ అని, ప్రతీ ఒక్క విద్యార్థి గాంధీ జీవిత చరిత్రను తెలుసుకోవడం, గాంధీగారి బాటలో నడిచే ప్రయత్నం చేసి దేశానికి ఆదర్శంగా ఉండాలని యువతకు గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చురకల రమణ, మారోజు సత్యవరప్రసాద్, కె వి.ఆర్ఎస్ కృష్ణారావు, కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, దాసరి వేణుగోపాల్ , తదితరులు పాల్గొ న్నారు.అలాగే స్థానిక ఆదర్శ్ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కె వి. ఆర్ ఎస్ కృష్ణా రావు ఆధ్వ్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు గాంధీ ఫోటో కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తగరపువలస గాంధీ బొమ్మ వద్ద పట్టణ అధ్యక్షులు తమ్మిన సూరి బాబు ఆధ్వర్యంలో ఘనంగా. గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తమ్మిన రాము కార్పొరేటర్ అభ్యర్థి సురేష్ ఎల్లారావు చంద్ర రావు సాయి గపొట్నూరు శీను తమ్మిన పులి ప్రచార కమిటీ అధ్యక్షులు పిల్లా రాజేష్ బీసీ సెల్ అధ్యక్షులు పైడ్రాజు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



ములగాడ : జాతిపిత మహాత్మాగాంధీ 151వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం సింధియా, మల్కాపురం, శ్రీహరిపురం, ములగాడ తదితర ప్రాంతాలలో పార్టీలకు,కులమతాలకు అతీతంగా ప్రభుత్వ ప్రవేటు పరిశ్రమలు, కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లలో స్వాతంత్ర్యసమరయోధుడు, అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధీ ,వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రాహాలకు, చిత్రపటాలకు క్షీరాభిషేకాలుచేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. సామ్రాజ్యవాదులను తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానీయుడు బాపూజీ అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం గురించి అతివాదులు, మితవాదులు అందరూ కలిసి బ్రిటీష్ వాళ్ళ పై పోరాటం చేసి ఎంతో మంది జాతీయ నాయకులు ప్రాణం త్యాగం చేసారని అన్నారు. స్వాతంత్ర్యసముపార్జనలో మహాత్మాగాంధీ అనుసరించిన శాంతియుత పోరాటం, సత్యగ్రాహం, అహింసామార్గం అధ్భుతమని అన్నారు. దేశంకోసం ఆయన చేసిన త్యాగాన్ని మరువలేమని అన్నారు. భారతదేశంలో ఉన్న ఎన్నోకులాలు, మతాలు, జాతులను ఏకతాటిపైకి తీసుకొచ్చి, తెల్లదొరల పాలన నుంచి విముక్తి చేసిన మహాత్ముడు గాంధీ అని కొనియాడారు. ఆయన అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా, తేదేపా, జనసేనా, బిజేపి, కార్మిక యూనియన్ ఇంటక్, తదితర పార్టీల నేతలు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



**61వ వార్డులో....** : వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్ ఆద్వర్యంలో మల్కాపురం గాంధీజీవీధి వద్ద మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకంచేసి, పూల మాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ అనుసరించిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు తేదేపా కార్పొరేటర్ అభ్యర్థి సర్వసిద్ది శ్రీలక్ష్మి, తెదేపా సీనియర్ నాయకులు కాకిపోలిరెడ్డి, ఉరుకూటి నర్శింగరావు, యువనాయకులు ఉరికూటి పైడిరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నగరాలవీధిలో.....** : జిల్లా ఇంటక్ ప్రధానకార్యదర్శి భోగవిల్లి నాగభూషణం ఆధ్వర్యంలో నగరాల వీధిలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా భోగవిల్లి నాగభూషణం మాట్లాడుతూ పరాయిపాలన నుంచి విముక్తి గావించి దేశ ప్రజలకు స్వాతంత్ర్యం సముపార్జించిన మహానీయుడు జాతిపిత మహాత్మాగాంధీ, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ నాయకులు నర్శింగరావు, తాతబాబు, రమేష్, ఈగల అచ్చిబాబు, నూకరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




**బిజేపి ఆధ్వర్యంలో.....** : శ్రీహరిపురం మహాత్మాగాంధీ మార్కెట్ సముదాయం వద్ద భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొలిమేర శ్రీనివాసరావు అధ్వర్యంలో మహాత్మాగాంధీ 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయులు జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిధిలో మొక్కల పెంపకానికి కృషి






విశాఖపట్నం : జాతిపిత మహాత్మా గాంధీజి 151వ జయంతిని పురస్కరించుకొని నగరంలో పచ్చదనం పెంపునకు నడుం బిగించి జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మొక్కల పెంపకానికి పలు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా, నగరపాలక సంస్థ ఉద్యాన విభాగం, ప్రగతి భారతి ఫౌండేషన్, తూర్పు నౌకాదళం భాగస్వామ్యంతో ఎత్తైన కొండ ప్రాంతాలలో, ఖాళీ మైదాన ప్రాంతాలలో వాయు మార్గం ద్వారా కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలైన పెదగంట్యాడ పరిసర ప్రాంతాలు, అగనంపూడి, నాయుడుతోట, చీమలపల్లి, చినముషిడివాడ, భీమిలి వద్ద పావురాల కొండ తదితర పరిసర ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా 50వేల విత్తన బంతులను జల్లే కార్యక్రమంను చేపెట్టారు. తూర్పు నావికాదళం స్థావరం INS డేగా నందు ఈ ఉత్సవ ప్రారంభ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో పాటూ, విశాఖ పార్లమెంట్ (రాజ్యసభ) సభ్యులు వి. విజయసాయిరెడ్డి, లోకసభ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, శాసన సభ్యులు టి. నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, ఎ.అదీప్ రాజ్, తూర్పు నౌకాదళ అధికారి బిశ్వజిత్ దాస్ గుప్తా, ఇతర నౌకాదళ అధికారులు సందీప్ ప్రధాన్, కెప్టన్ పార్ధ వి. భట్ , జివిఎంసి ఉద్యానసాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ మహాత్మునికి మరియు లాల్ బహుద్దూర్ శాస్త్రి కి ఘనంగా నివాళి



కంచరపాలెం : గాంధీ మహాత్మునిడు మరియు లాల్ బహుద్దూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ వై కా పా కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యంలో గాంధీ మహాత్మునికి మరియు లాల్ బహుద్దూర్ శాస్త్రి లకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు తైనాల విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ముందుగా గాంధీ మహాత్మునికి మరియు లాల్ బహుద్దూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్ సి సెల్ నాయకులు కె గౌతమ్ అద్వర్యం లో పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ భారతదేశానికి అహింసామార్గంలో స్వాతంత్ర్యం సముపార్జించిపెట్టిన సత్యాగ్రహ సేనాని మన జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన తన జీవితాన్నే ప్రయోగశాలగా మార్చుకుని సత్యశోధన చేసిన మహా జ్ఞాని బాపూజీగా భారతీయుల అభిమానం చూరగొన్న మహనీయుడని కొనియాడారు. భారతదేశాన్ని బానిసదేశంగా ఏలిన బ్రిటిష్‌వారు వెన్నులో వనుకు పుట్టించి చివరికి వారిచేతే కాకుండా ప్రపంచ దేశాలతోనే కొనియాడబడిన ఆయన ఆశయ సాధనకు మనందరం కృషిచేయాలని అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం సచివాలయ వ్యవస్థకి, గ్రామ , వార్డు వాలింటర్ వ్యవస్థ కు శ్రీకారం చుట్టి అన్ని సంక్షేమ పథకాలు , పౌర సేవలు ప్రజల ముంగిట కు అందేలా చేసి ప్రపంచ దేశాలకు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ బాణాల శ్రీను,సేనాపతి అప్పారావు, ,వార్డు అభ్యర్థులు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రిలకు ఘన నివాళి



విశాఖపట్నం : జాతిపిత బాపూజి మహాత్మా గాంధీజి 151వ జయంతి, దివంగత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జివిఎంసి కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీజి, లాల్ బహుదూర్ శాస్త్రిల విగ్రహాలకు విశాఖ పార్లమెంటు సభ్యులు (రాజ్యసభ) వై. విజయసాయిరెడ్డి, విశాఖ లోకసభ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, అనకాపల్లి లోకసభ సభ్యురాలు డా. సత్యవతి, శాసన సభ్యులు టి. నాగిరెడ్డి, ఎ. అదీప్ రాజ్, జి. అమర్ నాద్, వాసుపల్లి గణేష్ కుమార్, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మరియు జివిఎంసి అదనపు కమిషనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఇతర ఉన్నతాధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజి, లాల్ బహుదూర్ శాస్త్రిల సేవలను కొనియాడి స్మరించుకొన్నారు.

## వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలకు ప్రాధాన్యత

### రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి)



విశాఖపట్నం : ప్రభుత్వం ప్రజలకు చేరువలో పౌర సేవలు పారదర్శకంగా అందించేందుకుగాను ప్రత్యేకంగా చేపట్టిన వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తి అయినందున ప్రజలు ఆనందించి వార్డు సచివాలాయ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న వివిధ కేటగిరీ కార్యదర్శిలకు, వాలంటీర్లకు నిర్ణయాత్మక మద్దతు తెలుపుతూ, కార్పోరేషన్ పరిధిలో గల ప్రజలు రాత్రి ఏడు గంటల సమయంలో కరతాళ ధ్వనుల ద్వారా వారి మద్దతులను తెలియపరచి ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి తోడ్పాటుకు హర్షాతిరేకాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి గారికి తమ కృతజ్ఞతలు ఆనందంతో వెళ్ళబుచ్చారు. ఇందులో భాగంగా వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నందువలన సచివాలయ వ్యవస్థ మద్దతుగా బీచ రోడ్ లో గల వై.ఎస్. రాజశేఖర రెడ్డి కూడలి వద్ద రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ముత్తంసెట్టి శ్రీనివాస రావు(అవంతి), జిల్లా కలక్టరు వి. వినయ చంద్, జాయింట్ కలక్టరు అరుణ్ బాబు, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు, వాలంటీర్లుతో ప్రజార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన స్పందిస్తూ వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన ప్రజా సేవలందించడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు ఇతర అధికారులు, వై.ఎస్.ఆర్.సి.పి.నాయకులు పాల్గొన్నారు.





గ్రేటర్ విశాఖ 54 వ వార్డులో తెలుగు యువత నాయకులు కార్తీక్ (కుట్టా) ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 151 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్తీక్ కుట్టా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో జాతిపిత చేసిన మహోన్నత కార్యక్రమాల గురించి కార్తీక్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిలాని, పి.వి.రమణ, నాగరాజు, జె.జె.కుమార్, సుధ, పవన్, యువత తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ





చోడవరం: - చోడవరం పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో జాతిపిత, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. చోడవరం పంచాయతీ లో జరిగిన వేడుకలలో రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కరోనా సమయంలో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులను పూలమాలవేసి సత్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర ఉద్యమంలో బాపూజీ అనుసరించే మార్గాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దుర్గా శ్యాంసుందర్, ఈవోపీఆర్డీ చైతన్య, పంచాయతీ ఈవో లవ రాజు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు, పల్లా నర్సింగ్ రావు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com